


# విభారె
## తెలుగు దినపత్రిక
## VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : అవుల విజయ భాస్కర్ రెడ్డి బుధవారం 09-08-2023 సంపుటి : 04 సంచిక : 300 పేజీలు : 8 వెల : రూ 3-00

# సామాజిక న్యాయం గురించి మాట్లాడే అర్హత ఇండియా కూటమి పక్షాలకు లేదు

**నిన్న రాజ్యసభలో సెమీ ఫైనల్స్‌లో ఇండియా కూటమి పరాజయం**
**విపక్ష కూటమి ఇండియా పై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు**



న్యూఢిల్లీ ఆగష్టు 8 విపక్ష కూటమి ఇండియా పై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఇండియా కూటమిపై మోదీ విరుచుకుపడ్డారు. ఇండియానుంచి కుటుంబ పాలనకు, అవినీతికి, అవకాశవాద రాజకీయాలకు ముక్తి లభించాలన్నారు. నిన్న రాజ్యసభలో ప్రతిపక్ష పార్టీల కూటమికి సెమీ ఫైనల్స్ అని.. సెమీస్‌లోనే ఇండియా కూటమి ఓడిపోయిందన్నారు. సామాజిక న్యాయం గురించి మాట్లాడే అర్హత ఇండియా కూటమి పక్షాలకు లేదని మోదీ అన్నారు. సామాజిక న్యాయానికి ఇండియా కూటమి పార్టీల వల్లే నష్టం జరిగిందన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు జరిగిన సెమీ ఫైనల్స్‌లో ఇండియా కూటమి పరాజయంపాలైందని మోదీ అన్నారు. 2024 ఓటింగ్‌కు ముందు సెమీఫైనల్ అని కొందరు అహంకారంతో అన్నారన్నారు. సెమీఫైనల్‌లో విజయం సాధించినందుకు ఎన్డీఏ ఎంపీలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆగస్ట్ 9 నుంచి బీజేపీ మరో క్విట్ ఇండియా నినాదం ప్రారంభమవుతుందన్నారు. ఆగస్టు 14న విభజన దినాన్ని జరుపుకుందామని మోదీ అన్నారు. స్వాతంత్ర్య అమృత్ మహోత్సవ్ కార్యక్రమం పూర్తికాగానే ప్రతి గ్రామం నుంచి అమృత కలశ యాత్ర ప్రారంభమవుతుందన్నారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే ప్రణాళిక ఇందులో ఉందన్నారు. ప్రతి ఇంటిని సందర్శించి, ఆ ఇంటి పెద్దకు ఈ ప్రణాళికను ఇవ్వాలన్నారు. ప్రతి గ్రామంలో 75 మొక్కలు నాటాలన్నారు. ఆ తర్వాత ఈ కార్యక్రమం తహసిల్, జిల్లా, రాష్ట్ర స్థాయిని దాటుకుని ఢిల్లీకి చేరుకుంటుందని మోదీ అన్నారు.

# మరోసారి ఉదారత చాటుకున్న సీఎం జగన్

అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ఉదారత చాటుకున్నారు. గ్రామీణ ప్రాంత పేద విద్యార్థి కలను సాకారం చేసేందుకు ఆర్థిక భరోసా కల్పించారు. వివరాలు.. పాలకొల్లుకు చెందిన జహ్నవి దంగేటి ఏవియేషన్ శిక్షణకు గతంలో ఏపీ ప్రభుత్వం రూ. 50 లక్షల సాయం అందజేసింది. గతేడాది జూలైలో రాజమహేంద్రవరం పర్యటన సందర్భంగా సీఎం జగన్ జాహ్నవికి ఈ సాయం అందించారు. తాజాగా





రాజమహేంద్రవరం ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ నుంచి వరద బాధితులను పరామర్శించేందుకు కోనసీమ జిల్లాకు బయలుదేరుతున్న ముఖ్యమంత్రిని జాహ్నవి కలిశారు. పైలెట్ ఆస్ట్రోనాట్ అవ్వాలన్న తన కోరికను అర్థం చేసుకొని ఉన్నత చదువుకు చేసిన సాయానికి వైఎస్ జగన్‌కు జాహ్నవి, ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అమెరికాలోని ఫ్లోరిడాలో కమర్షియల్ పైలెట్ శిక్షణ నిమిత్తం అవసరమైన ఆర్థిక సాయం చేయాలని మరోసారి విజ్ఞప్తి చేయగా.. సీఎం సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా గతంలో ప్రభుత్వం చేసిన ఆర్థిక సాయంతో గ్రామీణ ప్రాంతానికి చెందిన జాహ్నవి ఐఐఏఎస్ ఫ్లోరిడా, యూఎస్ఏ నుంచి సైంటిస్ట్ వ్యోమగామి అభ్యర్థిగా సిల్వర్ వింగ్స్ అందుకున్నారని సీంఎ జగన్‌కు సమాచార శాఖ మంత్రి వేణుగోపాల్ వివరించారు. ఇప్పటికే జాహ్నవి నాసా ఇంటర్నేషనల్ ఎయిర్ అండ్ స్పేస్ ప్రోగ్రామ్‌లో పాల్గొని చరిత్ర సృష్టించిన మొదటి ఇండియన్‌గా గుర్తింపు తెచ్చుకుందని తెలిపారు. అయితే భారత సంతతికి చెందిన కల్పనాచావ్లా, సునీతా విలియమ్స్‌లా అంతరిక్షంలోకి అడుగుపెట్టాలన్న సంకల్ప స్ఫూర్తితో ముందుకెళుతున్నట్లు వైఎస్ జగన్‌కు జాహ్నవి వివరించారు.

## రైతులతో కలిసి తెలుగుగంగ కాలువను పరిశీలించిన మాజీ మంత్రి భూమా అఖిలప్రియ



రైతులతో కలిసి కాల్వను పరిశీలిస్తున్న దృశ్యం

ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 08 విభారె న్యూస్ : ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని తెలుగు గంగ ప్రధాన కాలువను ఆయకట్టు రైతులతో కలిసి మాజీ మంత్రి భూమా అఖిలప్రియ పరిశీలించారు. మంగళవారం గాజుల పల్లె నుండి రుద్రవరం వరకు తెలుగు గంగ ఆయకట్టును ఆమె రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు సాగులను లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని భూమా అఖిలప్రియ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ప్రధాన కాలువ దెబ్బతినిందని బ్లాకులు కూడా దెబ్బతిన్నాయని తాను గమనించడం జరిగిందని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఈ సందర్భంగా విలేకరులకు తెలిపారు. తక్షణమే తెలుగుగంగ ఆయకట్టు రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని అఖిల ప్రియ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆమెతోపాటు టిడిపి నాయకులు సిద్ధం రెడ్డి జాఫర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మెంబర్ రంగనాయకులు, సిరివెళ్ల టిడిపి మండల కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రధాని మోదీ ఎందుకు మణిపూర్ వెళ్లలేదు: గౌరవ్ గగోయ్




న్యూఢిల్లీ: లోక్‌సభలో అవిశ్వాస తీర్మానంపై చర్చ ప్రారంభమైంది. మూడు రోజుల పాటు చర్చ కొనసాగనున్నది. మణిపూర్ అంశంపై ప్రధాని మోదీ మౌనం వహించారని విపక్షాలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై ఇవాళ చర్చ మొదలుపెట్టారు. కాంగ్రెస్ పార్టీ నేత గౌరవ్ గగోయ్ ఆ చర్చను ప్రారంభించారు. నిజానికి ఆ పార్టీ నేత రాహుల్ గాంధీ చర్చను ఆరంభిస్తారని ఆశించినా.. ఆయన ముందుగా ఆ అంశంపై మాట్లాడలేదు. గౌరవ్ గగోయ్ మాట్లాడుతూ.. తప్పనిసరి పరిస్థితుల్లో అవిశ్వాస తీర్మానాన్ని తీసుకురావాల్సి వచ్చిందని, ఇది సంఖ్యా బలానికి చెందిన విషయం కాదు అని, మణిపూర్‌కు న్యాయం చేయాలన్నదే తమ ఉద్దేశమన్నారు. ప్రభుత్వంపై అవిశ్వాసాన్ని వ్యక్తం చేయడం కోసమే తాము తీర్మానాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. మణిపూర్ కోసం ఈ తీర్మానం తెచ్చామని, మణిపూర్‌కు న్యాయం జరగాలన్నారు. పార్లమెంట్‌లో మాట్లాడరాదు అని ప్రధాని మోదీ మౌనవ్రతం చేపట్టారని, ఆయన మౌనాన్ని బ్రేక్ చేసేందుకే ఈ తీర్మానాన్ని తీసుకువచ్చామన్నారు. ఆయన్ను మూడు ప్రశ్నలు అడగాలని ఉందని, ఇప్పటి వరకు ఆయన ఎందుకు మణిపూర్‌ను విజిట్ చేయలేదని, 80 రోజుల తర్వాత ఆ అంశంపై కేవలం 30 సెకన్లు మాట్లాడారని, ఎందుకు ఆయన ఇంత సమయాన్ని తీసుకున్నారని, మణిపూర్ సీఎంను ఎందుకు ఇంత వరకు తొలగించలేదని గౌరవ్ గగోయ్ ప్రశ్నించారు. ఈ అంశంపై మాట్లాడేందుకు భారత రాష్ట్ర సమితికి 12 నిమిషాల సమయాన్ని కేటాయించారు. బీజేపీకి 6 గంటల 41 నిమిషాలు కేటాయించారు. చర్చకు మొత్తం 16 గంటల సమయం కేటాయించారు. దాంట్లో కాంగ్రెస్ పార్టీకి గంటా 9 నిమిషాలు కేటాయించినట్లు తెలుస్తోంది.

# మున్సిపాలిటీ కౌన్సిల్‌ను రద్దుచేసి కలెక్టర్‌కు అప్పజెప్పండి

**విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న భూమా కిషోర్ రెడ్డి**

ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 08 విభారె న్యూస్ :- ఆళ్లగడ్డ మున్సిపాలిటీలో అభివృద్ధి పడకేసిందని మున్సిపల్ కౌన్సిల్ ను రద్దుచేసి కలెక్టర్ కు అప్పజెప్పాలని బిజెపి తాలూకా బాధ్యులు భూమా కిషోర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఏమి జరుగుతుందో ఎవరికి ఏమి అర్థం కావడం లేదన్నారు. సమావేశాలు మొక్కుబడిగా జరుగుతున్నా, తీర్మానాలు ఆమోదం కావడం లేదన్నారు. శాసనసభ్యులు గంగుల నాని తీర్మానాలు చేస్తున్నారని చైర్మన్ వాటిని ఒప్పుకోవడం లేదని ఆయన ఆరోపించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీర్వాదంతో మున్సిపల్ చైర్మన్ గా డాక్టర్ రామలింగారెడ్డికి అవకాశం వచ్చిందని మంచి పనికి కూడా సంతకం పెట్టకపోవడంతో ఆళ్లగడ్డ మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు కావడంలేదని ఆయన విమర్శించారు. ఎమ్మెల్యే, చైర్మన్ లు ఇంట్లో కూర్చుంటే మంచిదని భూమా కిషోర్ రెడ్డి ఎద్దేవా చేశారు. కౌన్సిల్ రద్దుచేసి ఆళ్లగడ్డ మున్సిపాలిటీని కలెక్టర్ కు అప్పజెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. లేదా ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని మున్సిపాలిటీలో అభివృద్ధి కి సంబంధించిన తీర్మానాలు పూర్తి చేసి పనులు చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆళ్లగడ్డకు వచ్చిన సందర్భంగా 56 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారని, దేవుడు వరమిచ్చినా పూజారి వరము ఈయడున్నట్లు చైర్మన్ సంతకాలు పెట్టకుండా మున్సిపాలిటీ అభివృద్ధికి అడ్డుపడుతున్నారు. పల్లెనిద్ర



కార్యక్రమంలో భాగంగా డి కొట్టాల, పెదకంబలూరు గ్రామాలలో బస చేశానని, ప్రతి గ్రామంలో సమస్యలు నిలబడి ఉన్నాయన్నారు. తెలుగు గంగ 17వ బ్లాక్ ను పరిశీలించడం జరిగిందని పూడికతీత పనులు నత్త నడకన సాగుతునాయన్నారు. వర్షాకాలం మొదలైందని పనులు త్వరగా పూర్తి చేసి రైతులకు నీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు.

# సినీ పరిశ్రమ పిచ్చుక అని ఒప్పుకున్నారా?

## చిరంజీవి వ్యాఖ్యలపై మంత్రిబొత్స కామెంట్

విజయవాడ,అగస్టు8( సినీ పరిశ్రమ ఒక పిచ్చుక అని ఒప్పుకున్నారా? ఆ విషయం చిరంజీవి చెప్పాలని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ ఏపీలో సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయన్నారు. పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం అంటూ.. చిరంజీవి ఎందుకు ఆ వ్యాఖ్యలు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతి సమస్యపై ప్రభుత్వం స్పందిస్తోందని, చిరంజీవి వ్యాఖ్యలను చూసిన తరువాత పూర్తి స్థాయిలో స్పందిస్తామని మంత్రి అన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు పై మంత్రి బొత్స కామెంట్స్ చేశారు. పోలవరం ప్రాజెక్టు గురించి చంద్రబాబు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాజశేఖర రెడ్డి హయాంలో పోలవరం పనులు వేగంగా జరిగాయని, ఆయన



తనయుడు వైఎస్ జగన్ పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తారని చెప్పారు. వైఎస్ తవ్వించిన పోలవరం కాలువల్ని చంద్రబాబు పట్టిసీమగా మార్చారన్నారు. పోలవరం నిర్వాసితులకు రావలసిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కేంద్రం వద్ద చంద్రబాబు తాకట్టు పెట్టారని ఆరోపించారు. ఇంకొక ఆరు నెలల్లో చంద్రబాబుకు ప్రజలు విశ్రాంతి ఇస్తారని అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు ఆటంకం కలిగించాలని చంద్రబాబు చూస్తున్నారన్నారు. పుంగనూరులో ముందుగా అనుకోకపోతే ఆ తుపాకులు, కత్తులు ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నించారు. లోకేష్ తన పాదయాత్రలో ఏ అధికారి గురించీ సరిగా మాట్లాడలేదని మంత్రి బొత్స అన్నారు. జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చేపట్టిన వారాహి యాత్రను తాము అడ్డుకోమని మంత్రి బొత్స స్పష్టం చేశారు. యాత్రల పేరుతో చట్టాలను చేతుల్లోకి తీసుకోవాలని అనుకుంటే మాత్రం ఊరుకోంమన్నారు.

# సంపాదకీయం

బుధవారం 09-08-2023

## చీతా ప్రాజెక్టుకు అడ్డంకులు...

ప్రాజెక్టు చీతా అంశంపై కేంద్ర ప్రభుత్వానికి సుప్రీం కోర్టు ఊరటనిచ్చింది. భారత్ లో చీతాలను తిరిగి ప్రవేశపెట్టేందుకు కేంద్రం తీసుకుంటున్న చర్యలను ప్రశ్నించేందుకు ఎలాంటి కారణం లేదని స్పష్టం చేసింది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సుప్రీంకోర్టు సమర్ధించింది. కునో నేషనల్ పార్క్‌లో చీతాల మనుగడ సాధ్యమేనా?.. ప్రాజెక్ట్ చీతాను కేంద్రం ప్రారంభించినప్పుడు చాలామంది మేధావులు వ్యక్తం వేసిన ప్రశ్న ఇది. అయితే.. కేంద్రం ఈ ప్రాజెక్టును సవాల్‌గా తీసుకుంది. ప్రతిష్టాత్మకంగా దాదాపు వంద కోట్ల ఖర్చుతో ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తోంది. సౌతాఫ్రికా, నమీబియా నుంచి భారత్‌కు రప్పించిన 20 చీతాలను నెలల పాటు పర్యవేక్షించి.. కునోలోకి వదిలింది. కానీ, అంతా సవ్యంగా సాగిపోతుందనుకున్న సమయంలో.. నెల వ్యవధిలోనే రెండు చీతాలు కన్నుమూశాయి. ఆ రెండూ ఇన్‌ఫెక్షన్‌లతోనే కన్నుమూశాయన్న అటవీ అధికారులు ప్రకటించారు. అయితే ఈ పరిస్థితిపై సౌతాఫ్రికా అటవీ శాఖ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఈ వ్యాఖ్యలపైనే కునో అధికారులు ఇప్పుడు ఆందోళన చెందుతున్నారు.నమీబియా, దక్షిణాఫ్రికా దేశాల నుంచి తీసుకొచ్చిన 20 చీతా లాల్లో ఆరు చీతాలతో పాటు మూడు కూనలు మృతి చెందాయి. దీనిపై దాఖలైన పిటిషన్ పై విచారణ చేపట్టిన న్యాయస్థానం కేంద్ర ప్రభుత్వ చర్యలను సమర్థిస్తూ దాఖలైన పిటిషన్ కొట్టివేసింది. 1952 తర్వాత భారత్ లో చీతాలు అంతరించిపోయినట్లు ప్రకటించిన తర్వాత సెప్టెంబర్లో కేంద్ర ప్రభుత్వం ప్రాజెక్టు చీతా ను ప్రారంభించింది. ఇందులో భాగంగా రెండు విడతల్లో నమీబియా, దక్షిణాఫ్రికా దేశాల నుండి 20 చీతా లను భారత్ కు తీసుకొచ్చింది. ఈ క్రమంలోనే నమీబియా నుంచి తీసుకొచ్చిన సాశా అనే ఆడ చీతా మార్చి 27న దక్షిణాఫ్రికా నుంచి తీసుకొచ్చిన ఉదయ్ అనే మగ చీతా ఏప్రిల్ 23న మృతి చెందాయి. దక్షిణాఫ్రికా నుంచి తీసుకొచ్చిన చీతా ల్లో ఒకటైన ఆడ చీతా దక్ష మే 9న మృతి చెందింది. అదే నెలలో జ్వాలా అనే చీతా కు పుట్టిన నాలుగు కోణాల్లో మూడు చనిపోయాయి. ఈ నెలలో మూడు మరణాలతో కలిపి మొత్తం వీటి మరణాల సంఖ్య 9 కి చేరింది.మరోవైపు చీతా ల కదలికలను గుర్తించేందుకు వాటి మెడలో వేసిన రేడియో కాలర్ల వల్లే అవి మృతి చెందుతున్నాయని వార్తలు వచ్చిన నేపథ్యంలో ఇటీవల వాటిని కూడా తొలగించారు. అయినా ఇటీవల మరో చీతా ప్రాణాలు కోల్పోవడంతో సంబంధిత శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ క్రమంలో వీటి ప్రాణాలకు ముప్పు ఏర్పడుతోందంటూ కొందరు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు న్యాయస్థానం చీతా లను భారత్ లో తిరిగి ప్రవేశపెట్టేందుకు కేంద్రం చేస్తున్న ప్రయత్నాలను న్యాయస్థానం సమర్ధించింది. అయితే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణుల సూచనలు తీసుకోవాలని కేంద్రాన్ని ఆదేశించింది.ప్రాజెక్టు చీతా కు సంబంధించి తీవ్ర కసరత్తు చేశామని, ప్రతి ఏటా 12-14 చీతా లను దేశానికి తీసుకొచ్చేందుకు ప్రాణాలికలు రచించామని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. ఈ మేరకు ఆయా దేశాలతో ఒప్పందాలు కూడా కుదుర్చుకున్నట్లు సుప్రీంకోర్టుకు కేంద్ర ప్రభుత్వం వివరించింది. కొన్ని సమస్యలు వస్తున్న మాట వాస్తవమేనని, అయితే వాటన్నింటినీ అదిగమించేందుకు ప్రయత్నిస్తున్నామని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. వాటితో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టుకు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. అయితే ప్రస్తుతం చీతా లు మృతి చెందుతున్న పరిణామాల మధ్య కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాల్సి ఉందని నిపుణులు చెబుతున్నారు.సౌతాఫ్రికా ఫారెస్ట్, ఫిషరీస్, ఎన్విరాన్‌మెంట్ విభాగం మధ్యప్రదేశ్ కునో నేషనల్ పార్క్‌లో సంభవించిన చీతాల మరణంపై స్పందించారు. ఈ ప్రాజెక్టును చేపట్టినప్పుడే.. మరణాలను తాము ఊహించామని వారంటున్నారు. అందుకు వాతావరణ మార్పులే ప్రధాన కారణంగా భావించవచ్చని చెబుతున్నారు. ప్రాజెక్ట్ చీతాలో భాగంగా.. నమీబియా, సౌతాఫ్రికా నుంచి భారత్ చీతాలను తెప్పించుకుంది. ఆ రీలొకేటింగ్ టైంలోనే మేం ఈ పరిస్థితిని అంచనా వేశాం. సాధారణంగా వాతావరణ మార్పులను ఒక్కోసారి అవి తట్టుకోలేవు. విపరీతమైన మార్పుల కారణంగానే అవి చనిపోవచ్చు. అలా కునోలో చీతాల మరణాలు మేం ఊహించినవే అని తెలిపారు. అయితే ఏదైనా జబ్బు పడి అవి చనిపోతున్నాయా?, సాధారణ ఇన్‌ఫెక్షన్‌లతోనే చనిపోతున్నాయా? అనేద ఇంకా తేలాల్సి ఉంది. భారత్ చేపట్టిన ప్రాజెక్ట్ చీతా.. ఒక రిస్కీ ఆపరేషన్. పైగా ప్రస్తుతం అది ఇంకా క్రిటికల్ ఫేజ్‌కు చేరుకుంది. ఎందుకంటే చీతాలు ఇప్పుడు పరిమిత ప్రాంతంలో లేవు. అవి సంచరించే సరిహద్దులు పెరిగిపోయాయి. కాబట్టి, ఎప్పటికప్పుడు వాటి ఆరోగ్యం గురించి పర్యవేక్షించడం వాటి సంరక్షకులకు కష్టతరంగా మారొచ్చు. అదే విధంగా వాటికి అయ్యే గాయాల్ని కూడా పర్యవేక్షించడం కష్టమే అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. సౌతాఫ్రికాలో చీతాలను భారీ ఎన్‌క్లోజర్‌లో ఉంచుతారు. రోజుకు రెండుసార్లు వాటిని పరిశీలిస్తారు. ఒకవేళ అడవిలో ఉంటే.. బృందాలు వాటిని అనుసరిస్తూ ఎప్పటికప్పుడు వాటిని పర్యవేక్షిస్తుంటాయి. కానీ, కునో ప్రాంతం ఫెన్సింగ్ రక్షిత ప్రాంతం కాదు. అంతేకాదు.. చీతాలకు పోటీగా చిరుతలు, తోడేళ్లు, ఎలుగు బంట్లు, హైనాలు సంచరిస్తుంటాయి. వాటి నుంచి కూడా ముప్పు పొంచి ఉండొచ్చు. వివిధ రకాల వాతావరణాల్లో వివిధ రకాల జంతువులను పరిరక్షించడం అతి పెద్ద సవాల్. చీతాల సంరక్షణ మరింత సంక్లిష్టంతో కూడుకున్నది. ఆవాసానికి అలవాటుపడితేనే అవి మనుగడ సాగించగలవని, అప్పటి వరకు వాటిని దగ్గరగా పర్యవేక్షించడమే మంచిదని కునో అధికారులకు సౌతాఫ్రికా అటవీ అధికారులు సూచిస్తున్నారు.

# విపక్షాల విశ్వాసానికి ఇది పరీక్ష

### అవిశ్వాస తీర్మానంపై మోడీ ఎద్దేవా
### బిజెపి పార్లమెంటరీ పార్టీ సమావేశంలో దిశానిర్దేశం

న్యూఢిల్లీ,ఆగస్ట్8(ఆర్ఎన్ఎ): లోక్‌సభలో ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానం ఇండియాలోని పార్టీలకు విశ్వాస పరీక్షేనని ప్రధాని మోడీ ఎద్దేవా చేశారు. 2024 జనరల్ ఎలక్షన్‌ల కంటే ముందే సెమీఫైనల్ చూడాలని ప్రతిపక్షాల కూటమి కోరుకుందని అభిప్రాయపడ్డారు. ఆ సెమిఫైనల్ రిజల్ట్ ఎలా ఉందో అందరూ చూశారని అన్నారు. మంగళవారం ఉదయం బీజేపీ పార్లమెంట్ పార్టీ సమావేశంలో పాల్గొన్న ప్రధానమంత్రి మోదీ ఎంపీలకు దిశానిర్దేశంచేశారు. లోక్‌సభలో అవిశ్వాస తీర్మానం చర్చకు రానున్న సందర్భంగా బీజేపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ కీలక కామెంట్స్ చేశారు. ఈ భేటీకి బీజేపీ జాతీయ అధ్యక్షుడు, ఆ పార్టీ ఎంపీ జేపీ నడ్డా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఢిల్లీ సర్వీసెస్ బిల్లు,అవిశ్వాస తీర్మానంపై జరిగిన మాటల యుద్ధం, జరుగుతున్న పరిణామాలను ఉదహరిస్తూ మోదీ ఈ కామెంట్స్ చేశారు. ఈ భేటీలో విపక్ష కూటమిపై ప్రధానమంత్రి మోదీ తీవ్ర విమర్శలు చేశారు. వాళ్లంతా ఒకరిపై ఒకరు అపనమ్మకంతో ఉన్నారని ఇదే వాళ్ల పతనానికి దారి తీస్తుందని జోస్యం చెప్పారు . అవిశ్వాస తీర్మానం సందర్భంగా మాట్లాడే వారి జాబితాను గుర్తు చేస్తూ వారంతా ఆఖరి బాల్‌కు సిక్స్ కొట్టాలనుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కూటమిలోని పార్టీలకు పరీక్ష పెట్టుకునేందుకే ఈ అవిశ్వాస తీర్మానాన్ని తెరపైకి తీసుకొచ్చారని మోదీ ఎద్దేవా చేశారు. ఎవరి కూటమిలో ఉన్నారో ఎవరు లేరో ఈ అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ సందర్భంగా తేల్చుకుంటారని విమర్శించారు. 2018లోనే వారిపై అవిశ్వాసం ప్రకటించామన్నారు మోదీ. కూటమిని మోదీ 'ఘమండియా' అని మరోసారి పిలిచారు. హిందీలో ఘమండియా అంటే అహంకారం అని అర్థం. ఆ కూటమిలోని కొందరు నేతలు చాలా అహంకారంతో ఉన్నారని, వాళ్లంతా బుజ్జగింపు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. నియంత్రుత్వ పోకడలను ప్రోత్సహిస్తూ ఇండియా కూటమిలో ఉన్న వాళ్లు ఇప్పుడు సామాజిక న్యాయం కోసం మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. బీజేపీకి వ్యతిరేకంగా ఏకైనా విపక్షాలు ఇండియాగా ఏర్పడ్డాయి. అప్పటి నుంచి ఆ కూటమిపై మోదీ ఎదురు దాడి చేస్తూనే ఉన్నారు. యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్‌ను కొత్తగా బ్రాండింగ్ చేయడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపణలు చేస్తున్నారు. దేశాభివృద్ధికి ప్రతిపక్ష కూటమి 'అడ్డంకి'గా మారిందని ఇండియా అనేది అవినీతి, వారసత్వ రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు.ఇండియానుంచి కుటుంబ పాలనకు, అవినీతికి, అవకాశవాద రాజకీయాలకు ముక్తి లభించాలన్నారు. నిన్న రాజ్యసభలో ప్రతిపక్ష పార్టీల కూటమికి సెమీ్గ÷నైల్స్ అని.. సెమీస్‌లోనే ఇండియా కూటమి ఓడిపోయిందన్నారు. సామాజిక న్యాయం గురించి మాట్లాడే అర్హత ఇండియా కూటమి పక్షాలకు లేదని మోదీ అన్నారు. సామాజిక న్యాయానికి ఇండియా కూటమి పార్టీల వల్లే నష్టం జరిగిందన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు జరిగిన సెమీ ఫైనల్స్‌లో ఇండియా కూటమి పరాజయం పాలైందని మోదీ అన్నారు. 2024 ఓటింగ్‌కు ముందు సెమ్గీ÷నైల్ అని కొందరు అహంకారంతో అన్నారన్నారు. సెమీ ఫైనల్‌లో విజయం సాధించినందుకు ఎన్డీఏ ఎంపీలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆగస్ట్ 9 నుంచి బీజేపీ మరో క్విట్ ఇండియా నినాదం ప్రారంభమవుతుందన్నారు. ఆగస్టు 14న విభజన దినాన్ని జరుపుకుందామని మోదీ అన్నారు. స్వాతంత్య్ర అమృత్ మహోత్సవ్ కార్యక్రమం పూర్తికాగానే ప్రతి గ్రామం నుంచి అమృత కలశ యాత్ర ప్రారంభమవుతుందన్నారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే ప్రణాళిక ఇందులో ఉందన్నారు. ప్రతి ఇంటిని సందర్శించి, ఆ ఇంటి పెద్దకు ఈ ప్రణాళికను ఇవ్వాలన్నారు. ప్రతి గ్రామంలో 75 మొక్కలు నాటాలన్నారు. ఆ తర్వాత ఈ కార్యక్రమం తహసిల్, జిల్లా, రాష్ట్ర స్థాయిని దాటుకుని ఢిల్లీకి చేరుకుంటుందని మోదీ అన్నారు.

## రైతులకు అండగా ఫసల్‌బీమా యోజన

### సకాలంలో ఆదుకుంటున్న పథకం
### బీమాపట్ల రైతుల్లో అవగాహనకు కృషి

నిజామాబాద్,ఆగస్ట్8(ఆర్ఎన్ఎ): రైతులకు కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం జిల్లా రైతాంగానికి వెన్నుదన్నుగా నిలుస్తుంది.. ప్రకృతి కరుణించక అనుకోని వైపరీత్యాలతో పంట నష్టపోతూ... ఇక వ్యవసాయం వద్దు అనుకునే రైతన్నకు ప్రధానమంత్రి ఫసల్ భీమ యోజన అండగా నిలుస్తోంది. దేశానికి వెన్నుముక రైతు , రైతు పంటలు పండిస్తేనే ప్రజలకు ఐదు వెళ్ళు నోట్లోకి వేలుతాయి. అలాంటి రైతు తాము పండించిన పంటకు అకాల వర్షాలతోనో అనుకోని వైపరీత్యాలతో పంట నష్టపోతే అ రైతు పరిస్తితి ఏంటి అనుకునే తరుణంలో ఫసల్ బీమాయోజన వారికి ఆసరాగా నిలిచింది. పంట నష్టపోయిన రైతన్నను అమ్మలా అదుకుంటూతుంది. వ్యవసాయం దండుగ అని గతంలో అన్న రైతుకు వ్యవసాయం పండుగా అనేలా ప్రతి రైతు ప్రకృతి వైపరీత్యాలకు బెదరకుండా తమ భూమిని సాగు చేసి వ్యవసాయాన్ని చేసే దైర్యాన్ని ఇస్తుంది.. ఫసల్ బీమా యోజన పథకం. రైతు తాము పండించే పంట పెట్టుబడి ఎకరాకు అందులో రెండు శాతం ఫసల్ బీమా పథకం ప్రీమియం కడితే చాలు వరిపంటకు ఎకరాకు 34 వేల బీమా ఉండగా అందులో రెండు శాతం అంటే 680 రూపాయలు ప్రీమియం కడితే చాలు అలగే మొక్క జొన్న ... వేరుశనిగె పంటలకు రెండు శాతం ఉండగా పసుపు పంటకు మాత్రం 3.5 శాతం ప్రీమియం చెల్లించాల్సి ఉంది.. దీంతో రైతుకు ఎదురయ్యే ఇబ్బందులు తెగుళ్ళు .. వడగళ్ళు.. పిడుగులు.. అకాల వర్షాలతో పంట నష్టపోతే ఆ రైతుకు ఫసల్ బీమా రక్షణగా నిలుస్తుంది.. వీటితో పాటు ఇందులోనే వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం ద్వారా పత్తి పంటతో పాటు మిర్చిపంటకు కూడా రైతు 5 శాతం ప్రీమియం చెల్లిస్తే వాతావరణం అనుకులించాకున్న వేసిన విత్తనం మొలకేత్తకపోయిన రైతుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పంట పెట్టుబడి నష్టపోకుండా ఫసల్ బీమా పథకం అండగా నిలుస్తుంది. పంటకోత తర్వాత జరిగే నష్టాలకూ బీమా వర్తిస్తుంది. పంటనష్టం జరిగిందని తెలియగానే బీమా మొత్తంలో 25 శాతం మొత్తాన్ని నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేస్తారు. అంతేకాదు క్లెయిమ్ సెటిల్ కోసం పంట నష్టాన్ని అంచనా వేయటానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడతారు. స్మార్ట్ ఫోన్ల ద్వారా పంట కోత సమాచారాన్ని ఫొటోలు తీసి, అప్‌లోడ్ చేస్తారు. గతంలో ఎన్నో పంట బీమా పథకాలు ఉన్న కూడా తాము అకాల వర్షాలతో నష్టపోయేవాళ్ళమని... ఇప్పుడు ఫసల్ బీమాపై వ్యవసాయ అధికారులతో పాటు బ్యాంకు అధికారులు అవగాహన కల్పించడంతో తాము వ్యవసాయం అంటే కష్టం కాదని వ్యవసాయాన్ని ఇష్టంతో చేసుతున్నామని రైతులు తెలుపుతున్నారు.

## కాళేశ్వరంపై కాంగ్రెస్ అనవసర విమర్శలు

### ప్రాజెక్ట్ ను పరిశీలిస్తే నిజాలు తెలుస్తాయి: ఎమ్మెల్సీ

కరీంనగర్,ఆగస్ట్8(ఆర్ఎన్ఎ): కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ ప్రాంతానికి వరంలాంటిదని, అయితే ఈ ప్రాజెక్టుపై విపక్షాలు అర్థం లేని ఆరోపణలు చేస్తున్నాయని మంత్రి గంగుల కమాలకర్ మండిపడ్డారు. మేడిగడ్డ వద్ద బ్యారేజీ నిర్మించి అనేక రిజర్వాయర్ల ద్వారా నీటిని తీసుకొచ్చి పదహారు జిల్లాల్లో 42 లక్షల ఎకరాలకు నీటిని అందించే సంకల్పంతో ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. ఈ మేరకు పనులన్ని వేగవంతంగా పూర్తి కావస్తున్నాయని తెలిపారు. ప్రతిపక్ష నాయకులు అవగాహన లేకుండా మాట్లాడుతూ ప్రజలను రెచ్చగొడుతున్నారన్నారు. వారి మాటలను ప్రజలు నమ్మవద్దని తెలిపారు. తెలంగాణ ప్రాంతమంతా సస్యశ్యామలం చేసేందుకోసం గోదావరి నీరు సముద్రంలోకి వృథాగా పోకుండా, ఒడిసి పట్టుకొని రాష్ట్రంలోని కోటి ఎకరాలకు అందించే ప్రయత్నం చేస్తుంటే అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. మేడారంలో జరుగుతున్న పనులు చూస్తే నీళ్లు వస్తయో! పోతయో అనేవిషయం తెలుస్తుందనీ అన్నారు. కాళేశ్వరంలో జరుగుతున్న పనులను చూస్తే విషయం అర్ధమవుతుందని హితవు పలికారు. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్, రైతులకు పెట్టుబడి సాయం కింద ఎకరానికి రూ.5వేలు అందజేయగా, రైతు మరణిస్తే అతని కుటుం బం రోడ్డున పడకుండా రూ. 5 లక్షల బీమా కల్పిస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌దని చెప్పారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న భూ రికార్డులను ప్రక్షాళన చేయించిందని తెలిపారు. ఒంటరి మహిళలు, దివ్యాంగులు, వితంతువులకు పెన్షన్‌ను అందించి ఆసరగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన నగదు, కేసీఆర్ కిట్టు పంపిణీతో జిల్లాలో ఉన్న ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రసవాల సంఖ్య ఎనభై శాతం పెరిగిందని తెలిపారు. పేదింటి ఆడపిల్లకు కల్యాణలక్ష్మి ద్వారా సాయం అందజేసి కుటుంబానికి అండగా నిలుస్తుందని తెలిపారు.

## ఢిల్లీలో డెంగ్యూ....




న్యూఢిల్లీ, ఆగస్టు 8, (న్యూస్ పల్స్)దేశ రాజధాని ఢిల్లీలో డెంగ్యూ విజృంభిస్తోంది. గతంలో ఎన్నడూలేని విధంగా రోజురోజుకీ వ్యాప్తి వేగవంతమవుతోంది. గత వారం రోజుల్లోనే 105 కొత్త కేసులు నమోదయ్యాయి. దీంతో దేశ రాజధాని ఢిల్లీలో ఈ ఏడాదిలో ఇప్పటి వరకు నమోదైన మొత్తం డెంగ్యూ కేసుల సంఖ్య 348 కి చేరింది. అందులోనూ.. మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ ఢిల్లీ పరిధిలోని వెస్ట్, సౌత్, నజఫ్‌గఢ్ జోన్లలో అత్యధిక కేసులు నమోదయ్యాయి. గడిచిన ఐదేళ్లలో ఆగస్టు 6 నాటికి తొలిసారి 175 డెంగ్యూ కేసులు నమోదుకాగా.. ఆగస్టు తొలివారంలో తొలిసారి వందకు పైగా డెంగ్యూ కేసులు రికార్డ్ కావడం ఢిల్లీ ప్రజల్ని కంగారు పెడుతోంది.మరోవైపు.. పరీక్షల కోసం పంపిన 20 శాంపిల్స్‌లో 19 'తీవ్రమైన' టైప్ 2 డెంగ్యూ స్ట్రెయిన్‌ను కనుగొనడం ఆందోళన కలిగిస్తోంది. డెంగ్యూ విజృంభణతో ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ అప్రమత్తమయ్యింది. ఎక్కడికక్కడ టెస్టులు నిర్వహిస్తోంది. డెంగ్యూతోపాటు సీజనల్ వ్యాధుల నియంత్రణకు ఢిల్లీ ప్రభుత్వం, మునిసిపల్ కార్పొరేషన్ యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టింది. గత నెలలో భారీ వర్షాలు, వరదలు ఢిల్లీని ముంచెత్తాయి. యమునా నది ఉప్పొంగడంతో దేశ రాజధాని షేక్ అయింది.వరదల కారణంగా ఢిల్లీలోని పలు ప్రాంతాలు రోజుల తరబడి నీటిలోనే మునిగి పోవడంతో దోమల ఉత్పత్తి పెరిగింది. ఇప్పటికీ.. కొన్ని ప్రాంతా లను బురద భయం వెంటాడుతోంది. అదే సమయంలో.. మున్సిప ల్ సిబ్బంది కూడా సమ్మె చేయడంతో పరిస్థితి మరింత తీవ్రమైంది. ఇక.. ప్రస్తుత డెంగ్యూ కేసుల సంఖ్య గత ఆరేళ్లలోనే అత్యధిక కేసులుగా లెక్కలు చెప్తున్నాయి. జనవరి నుంచి ఇప్పటివరకు నమోదైన 348 డెంగ్యూ కేసులతో పోల్చితే.. ప్రస్తుత పరిస్థితి తీవ్రమైనదిగా చెప్తున్నారు అధికారులు. ఇక.. 2015లో తీవ్రస్థాయిలో డెంగ్యూ ఢిల్లీని దడదడలాడించింది. అప్పట్లో వేలల్లో కేసులు నమోదు పదుల సంఖ్యలో మరణాలు సంభవించాయి.

## ఢిల్లీ ప్రజల సంక్షేమం కోసమే ఆర్డినన్స్

### బిజెపి ఎంపి డాక్టర్ లక్ష్మణ్ వెల్లడి

న్యూఢిల్లీ,అగస్టు8(ఆర్ఎన్ఎ): ఢిల్లీ ప్రజలకు ప్రత్యేక అవసరాల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ ఆర్డినెన్స్ తీసుకొచ్చిందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. మంగళవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్, ఆమ్ ఆద్మీ పార్టీల మధ్య మద్యం బంధం ఉందని, కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని విమర్శించారు. ఆస్తులు, ఇతర అంశాలను తారుమారు చేయడానికి మాత్రమే ఆప్ పార్టీ ఆర్డినెన్స్‌ను వ్యతిరేకిస్తోందని, అవినీతి, కుంభకోణాలకు అడ్రస్ గల పార్టీ అని.. అలాంటి అవినీతి పార్టీకి బీఆర్ఎస్ ఎంపీలు మద్దతు తెలుపుతున్నారంటే తెలంగాణ ప్రజలు గుర్తించాలన్నారు. అవినీతి పార్టీలకు చెక్ పెట్టేందుకు ఒక ఉద్యమం చేపట్టబోతున్నామని లక్ష్మణ్ అన్నారు. అవినీతిలో కూరుకుపోయిన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను రాజకీయంగా పుట్టగతులు లేకుండా చూడాల్సిన బాధ్యత తెలంగాణ ప్రజలపై ఉందన్నారు. మరోసారి అవిశ్వాస తీర్మానం తీసుకొచ్చారని, ఇండియా కూటమిలోనే ఒకరిపై ఒకరికి విశ్వాసం లేదని విమర్శించారు. మోదీ ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి పథకాలను చూడలేక ప్రతిపక్షాలు అవిశ్వాసం తీర్మానం ప్రవేశపెట్టాయని దుయ్యబట్టారు. చర్చకు అన్ని రకాలుగా సిద్ధంగా ఉంటే సభ నుండి పారిపోతున్నారని, అమిత్ షా కూడా మణిపూర్ అంశంపై చర్చకు సిద్ధంగా ఉన్నారని చెప్తుంటే అవిశ్వాసం పెట్టారన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన విధంగా బుద్ధి చెబుతారని ఎంపీ లక్ష్మణ్ అన్నారు.

## నేడు ప్రపంచ ఆదివాసి దినోత్సవం

అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు. ఆదివాసుల హక్కుల పరిరక్షణ కోసం ఈ దినోత్సవం నిర్వహించాలని 1994లో ఐక్య రాజ్య సమితి ప్రకటించింది.దేశ వ్యాప్తంగా నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు జరగనున్నాయి. ప్రపచవ్యాప్తంగా 70 దేశాల్లో 5 వేల తెగలకు చెందిన 38 కోట్ల మంది ఆదివాసీ గిరిజన తెగలు మనుగడ సాగిస్తున్నాయి. నిరక్ష్య రాస్యత, పోషకాహార లోపం తో ఇబ్బంది పడుతున్నారు. ఆదివాసీ లను అభివృద్ధి చేసేందుకు 1982 ఆగస్టు 9న ఆదివాసీ దినోత్సవం గా ప్రకటించారు. ఐటీడీఏ లు ఏర్పాటు చేసినా ఉపయోగం లేదు. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వ్యవహరించి వారి అభివృద్ధి కి కృషి చేయాలి.1982, ఆగస్టు 9న జెనివాలో అటవి వనరుల హక్కులకు సంబంధించిన సమస్యలపై 26 మంది స్వతంత్ర మానవ హక్కుల మేధావులతో వర్కింగ్ గ్రూప్‌ల సమావేశాన్ని జరిగింది. ఈ సమావేశంలో 140 దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## భార్యను హతమార్చిన భర్త

### భర్తను అదుపులోకి తీసుకున్న పోలీసులు

హైదరాబాద్,అగస్టు8(ఆర్ఎన్ఎ): నగరంలో దారుణం జరిగింది. అనుమానస్పద స్థితిలో ఓ మహిళ మృతిచెందింది. ఈ ఘటన రాజేంద్రనగర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. రాజేంద్రనగర్‌లో కొంతకాలంగా ఓ కుటుంబం ఉంటోంది. అయితే భార్యతో తరచూ భర్త గొడవ పడేవాడు. సోమవారం రాత్రి కూడా భార్య భర్తల మధ్య గొడవ పెద్దదై భర్త భార్యని హతమార్చినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అనుమానస్పదంగా మృతిచెందిన మహిళ పేరు సుధారాణిగా తెలుస్తోంది. తన అల్లుడే కూతురుని చంపినట్లు మృతురాలి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. దీంతో పోలీసులు భర్తని అదుపుతోకి తీసుకోని విచారణ చేపట్టారు.

## కారు బీభత్సం?ముగ్గురు స్పాట్ డెడ్

విశాఖపట్నం రిషికొండ సమీపంలో రాడిసన్ బ్లూ హోటల్ వద్ద కారు అదుపు తప్పింది. రోడ్డు మధ్యనున్న డివైడర్ ను ఢీకొంది. తరువాత ఒక చెట్టును గుద్దుకుని రోడ్డు అవతలికి దూసుకుపోయింది. ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనాన్ని డీ కొట్టింది. ద్విచక్ర వాహనంపై వెళు తున్న భార్య భర్తలు పృధ్వీరాజ్, ప్రియాంకలు ఘటనా స్థలంలోనే మృతి చెందారు. కారులో వున్న ఒక వ్యక్తి మణికుమార్ కుడా కారులేనే మృతిచెందాడు. కారు ప్రయాణికులు ముగ్గరు పరారీలో వున్నారు. గాయపడ్డ ఇద్దరిని ఆసుపత్రికి తరలించారు. కారు సాగర్ నగర్ నుంచి ఎండాడ వైపు వెళుతున్నట్లు సమాచారం.

## ఆర్ధరాత్రి ప్రారంభమయిన వీఆర్ ఏల అందోళన

అనకాపల్లి వీ ఆర్ ఏ ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అనకపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద 36 గంటలు ధర్నా దీక్షలు సోమవారం ఆర్ధరాత్రి ప్రారంభమయ్యాయి. దీక్షలను ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి కే లోకనాథం మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని అన్నారు. వీఆర్ఏల చేస్తున్న ఆందోళనకు సిపిఎం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని తెలిపారు. వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షులు కే రవికుమార్ మాట్లాడుతూ వీఆర్ఏలను రెగ్యులర్ చేయాలని,గ్రేడ్ వన్ వీఆర్వోలుగా ప్రమోషన్లు కల్పించాలని, తెలంగాణ రాష్ట్రంలో మాదిరిగా విఆర్యే లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ,చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా గెలిచిన తర్వాత జగన్మోహన్ రెడ్డి సమస్యల పరిష్కరిస్తానని హామీ ఇచ్చి మాట తప్పారని ,వెంటనే రాష్ట్ర సంఘంతో చర్చలు చేసి రెవెన్యూ మంత్రి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర సచివాలయాన్ని ముఖ్యమంత్రి నివాసాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

## పోలీసుల నిఘా నీడలో విజయవాడ విద్యుత్ సౌధ

విజయవాడ విద్యుత్ ఉద్యోగుల సంఘాల జేఏసీ నాయకులు మంగళవారం నాడు చలో విద్యుత్ సౌధ, మహాధర్నాకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. దీనిపై ఎటువంటి పోలీసుల అనుమతి కూడా లేదని ఎవరైనా ఉద్యోగులు నిబంధనలు అతిక్రమిస్తే ఏస్మా చట్టం కూడా ప్రయోగిస్తామనినగర పోలీసు కమిషనర్ హెచ్చరించారు. దాంతో విజయవాడ నగరంలో 144 సీఆర్పీసీ

సెక్షన్ అమలులో ఉందన్నారు.సోమవారం రాత్రి విద్యుత్ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ధర్నా కార్యక్రమాన్ని ఆగస్టు ఎనిమిదో తారీకు విరమించుకున్నామని, వర్క్ టూ రూల్ ఉద్యోగస్తులు అందరూ కూడా పాటించాలని పిలుపునిచ్చారు. అయితే ముందస్తు చర్యలలో భాగంగా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఉన్నతాధికారుల పర్యవేక్షణలో విద్యుత్ సౌధ ప్రాంతమంతా మంగళవారం ఉదయం నుంచి పోలీసుల నిఘా నీడలోనే కొనసాగుతోంది

# తిరుపతిలో తమ్ముళ్ల తుగవులాటలు



తిరుపతి, ఆగస్టు 8, అధిష్టానం అక్షింతలు వేశాక రోడ్డెక్కిన స్థానిక నాయకత్వానికి వ్యవహారం బూమరాంగ్ అవుతున్నట్టు తెలిసింది. మైలేజీ కోసం ఓ విషయంలో ఇన్ఛార్జ్ సుగుణమ్మ సహా?స్థానిక నేతలు చేస్తున్న ప్రయత్నాలు వికటిస్తున్నాయని పార్టీ కేడరే చెవులు కొరుక్కుంటోందట. ఎస్వీ యూనివర్శిటీ వేదికగా రాజకీయం చేయడం ఇప్పుడు పార్టీలో హాట్గా మారింది. తిరుపతి మాస్టర్ ప్లాన్లో భాగంగా ఎస్వీ యూనివర్శిటీలో పబ్లిక్ రోడ్డు వేసేందుకు ముందుకు వచ్చింది మున్సిపల్ కార్పొరేషన్. దీనిపై అభ్యంతరాలు చెబుతున్నాయి టీడీపీ, బీజేపీ, జనసేన. యూనివర్శిటీ వాతావరణం పాడవుతుందని, భద్రతా పరమైన సమస్యలు వస్తాయన్నది ప్రతిపక్షాల అభ్యంతరం. అయితే ఇక్కడే ఇంకో ట్విస్ట్ ఉంది. అభివృద్ధి చెందుతున్న తిరుపతి భవిష్యత్ అవసరాల కోసం అంటూ?..2017లో అప్పటి టిడిపి ప్రభుత్వ హయాంలోనే మాస్టర్ ప్లాన్ను ఆమోదించారు. కానీ.. అది పేపర్కే పరిమితమైంది. తర్వాత వైసీపీ అధికారంలోకి వచ్చాక మాస్టర్ ప్లాన్ అమలు మొదలైంది. నిధుల కొరత, ఇతరత్రా సమస్యలను అధిగమించి దాదాపు 80 శాతం ప్లాన్ అమలైందటున్నాయి అధికార వర్గాలు. అందులో భాగంగా?14 కొత్త రోడ్లు,పదికిపైగా పాత రోడ్ల అభివృద్ధితో పాటు అధిక సంఖ్యలో ఫ్రీ లెఫ్ట్ లను అభివృద్ధి చేశారు. వంద, ఎనపై అడుగుల రోడ్ల నిర్మాణం దాదాపు పూర్తి అయి ప్రజలకు అందులో బాటులోకి వచ్చాయి. ఈ క్రమంలోనే యూనివర్శిటీలో నుంచి రోడ్డు వేయాలన్న ప్రతిపాదన వచ్చింది. ఇదే తాజా వివాదానికి కారణమైంది.వర్శిటిలో రోడ్ల నిర్మాణం ఎలా చేస్తారంటూ టిడిపి సహా ప్రతిపక్ష పార్టీలు నిరసనకు దిగాయి. యూనివర్సిటీలో ప్రశాంతం వాతావరణం పోతుందని, అవసరం లేని చోట్ల రోడ్లు వేస్తున్నారంటూ? ధర్నాలకు దిగుతున్నారు. మిగతా పార్టీల సంగతి ఎలా ఉన్నా? టీడీపీలో మాత్రం ఆందోళనల విషయంలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయట. అందుకే ఆందోళన కార్యక్రమాలకు అంతా రావడం లేదని కూడా అంటున్నారు. గతంలో మనమే మాస్టర్ ప్లాన్ గురించి మాట్లాడాం. ఇప్పుడు అదే అమలవుతోంది. అలాంటప్పుడు వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తే? మనకే తేడా కొట్టదా అన్నది కొందరు నాయకుల ప్రశ్న. అటు నగర వాసులు కూడా దీని మీద పెద్దగా రియాక్ట్ అవకపోగా? అవే ప్రశ్నలు అడగడం టీడీపీ నేతలకు మింగుడు పడటం లేదటఈ విషయంలో ఇన్ఛార్జ సుగుణమ్మపై సొంత పార్టీ నేతలు గరం గరంగా ఉన్నట్టు తెలిసింది. ఇన్నాళు ళ సైలెంట్ గా ఉండి ఎన్నికల ముందు ఆమె సెల్ఫ్ గోల్ వేసుకుంటున్నారని పార్టీలో ఆవేదన వ్యక్తం అవుతున్నట్టు తెలిసింది. మరోవైపు వైసీపీకి మనమే ఫ్రీగా పబ్లిసిటీ చేసి పెడుతున్నామన్న అభిప్రాయం కూడా తిరుపతి టీడీపీలో ఉందట. నాలుగేళ్ళ నుంచి మాస్టర్ ప్లాన్ అమలు పనులు జరుగుతున్నా? జనం పెద్దగా పట్టించుకోలేదంటున్నారు. ఏదో.. కూలగొడుతున్నారు, కడుతున్నారు, రోడ్లేస్తున్నారని అనుకుంటున్నారు తప్ప అంతగా చర్చ జరగలేదని, టీడీపీ ఆందోళనల తర్వాతే ఇన్ని పనులు జరిగాయా అని జనం మాట్లాడుకుంటున్నారని చెబుతున్నారు. అటు బీజేపీ, జనసేన కూడా అనవసరంగా టీడీపీతో కలిసి వెళ్ళి మనమూ ఇరుక్కున్నామన్న భావన ఉన్నట్టు తెలిసింది. ఇవన్నీ చూస్తూన్న వైసిపి కేడర్ మాత్రం ఫుల్ జోష్గా ఉందట. చేస్తున్న పనుల గురించి ఎలా చెప్పుకోవాలో ఆలోచిస్తున్న టైంలో ప్రతిపక్షాలే మాస్టర్ ప్లాన్ రోడ్ల అభివృద్ధిపై ఫుల్ పబ్లిసిటీ ఇచ్చేశాయంని తెగ సంబరపడి?పోతున్నట్టు తెలిసింది. తిరుపతి టీడీపీ నేతల సెల్ఫ్గోల్పై జిల్లా రాజకీయవర్గాల్లో గట్టి చర్చే జరుగుతోంది

# అచ్చెన్నకు దూరమవుతున్న తమ్ముళ్లు

శ్రీకాకుళం, ఆగస్టు 8, ఇన్నాళ్లూ జిల్లాతో పాటు ఉత్తరాంధ్రలోనూ ఆయన హవా సాగింది. ఆయన ప్రాతినిథ్యం వహించిన పార్టీ అధికారంలో లేకున్నా రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో అన్నీ తానై వ్యవహరించారు. అధినేతతో ప్రతి సమావేశంలోనూ వేదిక పంచుకుని కీలక నిర్ణయాల్లో భాగస్వామిగా నిలిచారు. అసెంబ్లీలోనూ, బయట పార్టీ గొంతును బలంగా వినిపించారు. ఈ క్రమంలో బీఏసీ సమావేశంలో స్వయంగా ముఖ్యమంత్రి జగన్ నుంచి కూడా ప్రశంసలు అందుకున్నారు. అయితే.. ఇదంతా గతం. ఇప్పుడు పార్టీలో భవిష్యత్ నాయకుడిగా ముద్రపడిన యువనేతకు, ఆ నాయకుడికి మధ్య గ్యాప్ వచ్చినట్టు ప్రచారం జరుగుతోంది. దీనికి ఆ నాయకుడి వ్యతిరేకులు మరింత ఆజ్యం పోస్తున్నట్టు సమాచారం. ఇంతకీ ఎవరా నాయకుడు? ఏంటా కథ? తెలుసుకోవాలంటే ఈ వివరాలు చదవండి.టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడుకు పార్టీలో ఎదురులేదు. 2014లో టీడీపీ అధికారంలోకి రావడంతో అచ్చెన్నకు మంత్రి పదవి దక్కింది. అప్పటినుంచి జిల్లా రాజకీయాల్లో, టీడీపీలో అచ్చెన్న ప్రాధాన్యం పెరిగింది. 2019 ఎన్నికల్లో వైసీపీ ఫ్యాన్ ప్రభంజనంలోనూ టెక్కలిలో అచ్చెన్నాయుడు విజయం సాధించారు. తర్వాత ఈఎస్ఐ కుంభకోణంలో ఆయన పాత్ర ఉందని ప్రభుత్వం అచ్చెన్నపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసింది. తర్వాత కళా వెంకట్రావును తప్పించి రాష్ట్ర పార్టీ అధ్యక్ష బాధ్యతలను అచ్చెన్నాయుడికి కట్టబెట్టారు చంద్రబాబు.ఇటీవల చోటుచేసుకున్న కొన్ని పరిణామాలు అచ్చెన్నకు, అధిష్టానానికి మధ్య గ్యాప్ రావడానికి కారణమయ్యాయనే వాదనలు వినిపిస్తున్నాయి. దాంతో అచ్చెన్న అనుచరు లుగా ముద్ర పడిన వారికి రానున్న ఎన్నికల్లో బెర్తులు ఉండకపోవచ్చునే ప్రచారం సాగుతోంది. వాస్తవంగా అచ్చెన్న రాష్ట్ర అధ్యక్ష పదవి చేపట్టాక దూకుడు పెం చారు. దీంతో ఆయన వర్గంగా కొందరిపై ముద్రపడింది. రాష్ట్ర అధ్యక్షుడిగా అచ్చెన్న మాట చెల్లుతుందని కొందరు భావించి ఆయనే జపమే చేస్తున్నారు. వాస్తవంగా జిల్లా విషయానికి వస్తే.. ప్రధానంగా పాతపట్నం నియోజకవర్గా నికి చెందిన మామిడి గోవిందరావు, శ్రీకా కుళానికి చెందిన గొండు శంకర్, ఎచ్చె ర్లకు చెందిన కలిశెట్టి అప్పలనాయుడు.. అచ్చెన్న గ్రూపునకు చెందిన వారిగా ప్రచారం జరుగుతోంది. అయితే, ప్రస్తుత పరిస్థితిలో అచ్చెన్న మాట అధినేత చంద్ర బాబు, యువనేత లోకేట్ల వద్ద చెల్లేలా లేదని సమాచారం. రెండేళ్ల కిందట తిరుపతి పార్లమెంట్ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల క్యాంపెయిన్లో భాగంగా ఓ హోటల్లో టీడీపీని ఉద్దేశించి.. 'పార్టీలేదూ.. బొక్కాలేదు..' అంటూ అచ్చెన్న వాఖ్యానించిన వీడియోలు వైరల్ అయ్యాయి. అదేక్రమంలో పార్టీ యువనేత లోకేశ్ ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు అచ్చెన్న చేశారనే ఆరోపణలు ఉన్నాయి. దాంతో ఆ వ్యాఖ్యలు మిగిలిన రాజకీయాల పార్టీలకు ప్రచార అస్త్రాలుగా మారాయి కూడా. తిరుపతి ఉప ఎన్నికల సందర్భంగా పెరిగిన గ్యాప్ అంతకం తకూ ఎక్కువైంది. మరోవైపు కళా వెంకటరావుకు కింజరాపు కుటుంబానికి వైరం ఎప్పటి నుంచో కొనసాగుతుండటం, కళా.. లోకేశ్ తో సత్సంధాలు నెరుపుతుండటం అందరికీ తెలిసిందే. దీంతో కళా చెప్పిన మాటలకు లోకేశ్ ప్రాధాన్యం ఇస్తున్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు 2017లో జరిగిన క్యాబినెట్ విస్తరణలో కళాకు మంత్రి పదవి దక్కడం వెనుక లోకేశ్ సిఫార్సు ఉంది. ఇటీవల రాజమండ్రిలో నిర్వహించిన మహానాడు వేదికగా లోకేశ్, అచ్చెన్న మధ్య అపార్థాలు చోటు చేసుకున్నాయట. ఇదీ.. వారిద్దరి మధ్య దూరం పెరగడానికి కారణమే. మహానాడు జరుగుతున్న సమయంలో లోకేశ్ యువగళం పాదయాత్రలో ఉన్నారు. యాత్రకు బ్రేక్ ఇచ్చి మహానాడుకు వచ్చారు. ఆ సమయంలో అందరూ నాయకులు లోకేశ్ ను ఆలింగనం చేసుకున్నారు. అచ్చెన్న మాత్రం లోకేశ్ను ఆలింగం చేసుకునేందుకు తటాపటాయించారు. ఇందుకు కారణాలు సహేతుకంగా ఉన్నప్పటికీ అపర్ధాలు అనివార్యమయ్యాయి. మళ్లీ వారిద్దరి మధ్య దూరం పెరిగినట్టయింది. వాస్తవంగా అక్కడ జరిగింది వేరు.. యువగళం పాదయాత్ర నుంచి లోకేశ్ ఆదరాబాదరాగా రావడంతో చెమటతో ఉన్నారు. అచ్చెన్న సైతం కార్యక్రమ నిర్వహణలో బిజీగా ఉంటూ.. చెమటతో ఉన్నారు. ఇలాంటి పరిస్థితిలో లోకేశ్ను ఆలింగం చేసుకుంటే ఇబ్బంది పడతారనే ఉద్దేశంతో అచ్చెన్న వెనక్కి తగ్గారు. అదే విషయాన్నీ యువనేతకు చెప్పారు. అయితే.. అచ్చెన్న ఉద్దేశపూర్వకంగానే తప్పించుకున్నారని లోకేశ్ భావించినట్టు సమాచారం. అప్పటికే వారి మధ్య ఉన్న గ్యాప్నకు.. ఈ ఘటన ఆజ్యం పోసినట్టయింది. కాగా.. విజయనగరం జిల్లా నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్ఛార్జ కర్రోతు బంగార్రాజు పేరును టీడీపీ అధిష్టానం ప్రకటించింది. అయితే.. ఆ నియోజకవర్గంలో సీనియర్ నాయకుడు పతివాడ నారాయణస్వామినాయుడు కుటుంబం ఉండగా కర్రోతు పేరు ప్రకటించడంపై భిన్నవాదనలు వినిపిస్తున్నాయి. పతివాడ గతంలో మంత్రిగా పనిచేయడమే కాదు పార్టీకి విధేయుడిగానూ ముద్రపడ్డారు. ఆ కుటుంబాన్ని కాదని కర్రోతుకు బాధ్యతలు కట్టబెట్టడంలోనూ అచ్చెన్న పాత్ర ఉందనే ప్రచారం జరిగింది. ఈ విషయంలో కర్రోతుకు అచ్చెన్న హామీ ఇచ్చారని.. ఇందుకు సంబంధించి అచ్చెన్నకు ఆర్థిక లబ్ధి చేకూరుతుందనే ప్రచారం సాగుతోంది. ఇదే విషయాన్ని లోకేశుకు అచ్చెన్న వ్యతిరేకులు ఫిర్యాదు చేశారట. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా గాడు చిన్నికుమారిని పార్టీ అధిష్టానం ముందు ఎంపిక చేసింది. అయితే.. అనూహ్యంగా వేపాడ చిరంజీవి రావు పేరు తెరపైకి వచ్చింది. చివరకు వేపాడను అధిష్టానం ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించింది. దీనివెనుక అచ్చెన్న చక్రం తిప్పారు. ఇందుకు అచ్చెన్న ఆర్థిక లబ్ధి పొందారని బయట టాక్ నడుస్తోంది. ఇటీవల పార్టీ అధినేత చంద్రబాబును శ్రీకాకుళం నియోజకవర్గానికి చెందిన మాజీ మంత్రి గుండ అప్పల సూర్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి దంపతులు కలిశారు. నియోజకవర్గంలో రాజకీయ పరిస్థితులు, టీడీపీలో గ్రూపుల విషయాన్ని వివరించారు. అచ్చెన్నే దీనంతటికీ కారణమని అధినేతకు గుండ దంపతులు ఫిర్యాదు చేశారు.ఇదే క్రమంలో పాతపట్నం నియోజకవర్గ ఇన్ఛార్జ్ కలమట వెంకటరమణ కూడా పార్టీపరంగా దూకుడు పెంచారు. ఎచ్చెర్ల నియోజకవర్గానికి చెందిన కలిశెట్టి అటు అధినేత చంద్రబాబ, ఇటు యువనేతతో టచ్లో ఉంటూ.. తన ప్రయత్నాలు తాను చేసుకుంటున్నారు. అయితే.. అచ్చెన్న కనుసన్నల్లో రాజకీయం చేస్తున్న నాయకులకు వాస్తవంగా ఈ సారి అవకాశం దక్కే పరిస్థితి కనబడంలేదు. వచ్చే ఎన్నికల్లో జిల్లాలో అభ్యర్థుల ఎంపిక విషయంలో అచ్చెన్న మాట చెల్లుబాటయ్యేలా లేదు.

# అసైన్డ్ భూములు రిజిస్ట్రేషన్ కోసం ప్లాన్

విజయవాడ, ఆగస్టు 8, ఏపీలో అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కుల్ని కల్పించడంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2003 జులై 31కు ముందు కేటాయించిన భూములపై ఆంక్షల్ని తొలగించనున్నట్లు ప్రకటించిందిఅసైన్డ్ భూములపై ఆంక్షల్ని తొలగించే విషయంలో 20ఏళ్ల క్రితం మంజూరైన వాటిని లబ్దిదారులకు బదలాయించాలని నిర్ణయించారు. ప్రభుత్వం జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్ తేదీ 2023 జులై 31వ తేదీని ప్రామాణికంగా తీసుకుని 20 ఏళ్ల ముందు లబ్ధిదారులకు కేటాయించిన అసైన్డ్ భూములను నిషిధిత జాబితా నుంచి తొలగించనున్నారు2003 జులై 31కి ముందు లబ్ధిదారులకు ప్రభుత్వం ఇచ్చిన అసైన్డ్ భూములపై లబ్ధిదారులకు యాజమాన్య హక్కులు సంక్రమిస్తాయి. ఈ మేరకు ఆదివారం భూపరిపాలన శాఖ ప్రధాన కమిషనర్ జి.సాయిప్రసాద్ ఆదేశాలు ఇచ్చారు. అసైన్డ్ భూములను నిషిద్ధ జాబితానుంచి తొలగించే ముందు అర్హుల పేర్లను గ్రామ/వార్డు సచివాలయాల్లో ప్రదర్శించి వారం రోజుల వ్యవధితో అభ్యంతరాలను స్వీకరిస్తారు. అభ్యంతరాల పరిశీలన అనంతరం అర్హుల జాబితాలను జిల్లా రిజిస్ట్రార్లకు అందించాలని కలెక్టర్లకు సూచించారు.జిల్లా గెజిట్లలో సైతం లబ్దిదారుల వివరాలను ప్రచురించాలని సూచించారు. ప్రస్తుతం 22–ఎ రిజిస్ట్రేషన్ యాక్ట్–1908 ప్రకారం నిషిద్ధ జాబితాలో ఉన్న ఎసైన్డ్ భూములను తప్పించేందుకు అనుసరించాల్సిన విధివిధానాలను ఉత్తర్వుల్లో వివరించారు.లంక భూములు, చెరువులు/వాగులు అసైన్డ్ భూముల పరిధిలోకి రావు. నిషిద్ధ జాబితా నుంచి అసైన్డ్ భూములను తప్పించే ముందు తీసుకోవాల్సిన చర్యలన్నింటిని జిల్లా జాయింట్ కలెక్టర్ల ఆధ్వర్యంలో పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. ఇందుకు అనుగుణంగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు.భూముల రికార్డులను క్రమబద్ధీకరించడంలో భాగంగా తాసీల్దార్లు ఇప్పటికే ఇంటి స్థలాలు/వ్యవసాయ సాగు కోసం ప్రభుత్వం కేటాయించిన భూములను సర్వేనంబర్ల వారీగా గుర్తించారు. వీటి ఆధారంగా వీఆర్వోలు డీకేటీ రిజిస్టర్లు, 1బి, అడంగళ్లు, ఇతర రికార్డులను తనిఖీ చేసి ఆన్లైన్లో నమోదు చేయాల్సి ఉంటుంది. అసైన్డ్ భూములకు అసలు పట్టాదారులు/వారసుల ఆధీనంలో ఉన్నారో లేదో పరిశీలించడంతో పాటు వాటిని ఏ సంవత్సరంలో కేటాయించారో పరిశీలించాల్సి ఉంటుంది.

# దిగొస్తున్న కూరల ధరలు



విజయవాడ, ఆగస్టు 8, డబుల్ సెంచరీ దిశగా పరిగెడుతున్న టమోటో ధరలకు బ్రేక్ పడింది.. గత పది రోజులుగా భారీగా పెరుగుతూ రైతు మార్కెట్లోనే 150 రూపాయలకు చేరిన టమోటో ధరలు కాస్త ఇప్పుడూ ఏకంగా 70 రూపాయలు తగ్గాయి. అంటే సగానికి సగం ధర తగ్గినట్లే.. ఇక వచ్చే వారం రోజుల్లో ఈ ధరలు మరింత తగ్గనున్నట్లు మార్కెట్ వర్గాలు చెప్తున్నాయి. రైతు మార్కెట్లలోనే నిన్నటి వరకు కేజీ 150 ఉంటే ఇక రిటైల్ మార్కెట్ లో ఖ్వాలిటీ బట్టి 200 కు పైనే అమ్మేసుకున్నారు...కొన్ని రోజులైతే చాల చోట్లో టమోటోలు అసలు కనుమరుగైపోయాయి...సబ్సిడీ టమోటాలు కోసం జనాలు..డబుల్ సెంచరీ దిశగా పరిగెడుతున్న టమోటో ధరలకు బ్రేక్ పడింది.. గత పది రోజులుగా భారీగా పెరుగుతూ రైతు మార్కెట్లోనే 150 రూపాయలకు చేరిన టమోటో ధరలు కాస్త ఇప్పుడూ ఏకంగా 70 రూపాయలు తగ్గాయి. అంటే సగానికి సగం ధర తగ్గినట్లే.. ఇక వచ్చే వారం రోజుల్లో ఈ ధరలు మరింత తగ్గనున్నట్లు మార్కెట్ వర్గాలు చెప్తున్నాయి. 60 ఏళ్ళలో ఎన్నడూ లేని విధంగా రికార్డ్ స్థాయిలో టమోటో ధరలు ఈసారి సామాన్యులని అల్లాడించాయి. మహా ఉంటే పది రూపాయలు, అదీ దాటితే 25, అంతకు మించి పైకి వెళ్లని టమోటో ధరలు ఈసారి ఆకాశాన్ని తాకాయి.తెలుగు రాష్ట్రాల్లోనే పలు చోట్లు ఏకంగా డబుల్ సెంచరీ క్రాస్ చేశాయంటే సాధారణ విషయం కాదు? రైతు మార్కెట్లలోనే నిన్నటి వరకు కేజీ 150 రూపాయల ధర ఉంటే ఇక రిటైల్ మార్కెట్లో క్వాలిటీ బట్టి 200 రూపాయల కంటే పైనే అమ్మేసుకున్నారు కూరగాయల వ్యాపారులు. కొన్ని రోజులైతే చాలా చోట్లో టమోటాలు అసలు కనుమరుగైపోయాయి. సబ్సిడీ టమోటాలు కోసం జనాలు రైతు మార్కెట్లలో ఎలా క్యూ కట్టారో ప్రత్యేకంగా చప్పాల్సిన అవసరం లేదు.ఇక ఒకానొక స్టేజ్లో ప్రభుత్వం కూడా భారీగా పెరిగిన టమోటా ధరలకు వారం పాటు ఇవ్వకుండా హాండ్స్ అప్ అంది? ఇక వ్యాపారాలు కూడా టమోటా భారాన్ని మోయ్యలేక బాయ్కట్ కూడా చేసారు.. అలాంటి టమోటో ధర ఇప్పుడు కొండ దిగిందా అంటే ప్రస్తుత పరిస్థితులు చూస్తే అవుననే అనిపిస్తుంది?గత నెల రోజులకు పైగా టమోటా ధరలు పెరుగుతూనే ఉన్నాయి తప్పా ఎక్కడ తగ్గలేదు తగ్గినా మహా అయితే ఐదు రూపాయలు తగ్గి మళ్ళీ 10 రూపాయలు పెరిగాయి. అలాంటిది ఇప్పుడు ఏకంగా కేజీ టమోటోపై రైతు మార్కెట్ లోనే 70 రూపాయలు తగ్గి ప్రస్తుతం కేజీ టమోటో 80 రూపాయలుగా ఉంది. అంటే సగానికి సగం తగ్గినట్లే. ఇక రిటైల్ గా కూడా టవెూటో ధరలు తగ్గుముఖం పడుతున్నాయి.నిన్నటి వరకు మార్కెట్ యార్డ్స్ ల 4300 పలికిన 23 కేజీల టమోటో బాక్సు ధరలు ఆదివారం నాటికీ అత్యధికంగా 2300కి చేరటమే ఈ ధరల తగ్గుదలకు కారణం? ఇక నాణ్యతను బట్టి బాక్సు 1500 రూపాయల నుండి 2300 వరకు పలికింది. దాంతో టమోటో ధరలు నాణ్యతను బట్టి కిలో 65 రూపాయల నుంచి 100 రూపాయలకు చేరుకున్నాయి?మిగతా రాష్ట్రాల్లో కూడా పరిస్థితి కాస్త మెరుగవ్వటంతో ఇక్కడ నుండి ఎగుమతి చేసే టమాటా లోడ్ కూడా తగ్గిందని?రాబోయే రోజుల్లో రెగ్యులర్ సబ్సిడీ ధరకు మార్కెట్ లో టమోటోలు వచ్చేస్తాయి భావిస్తున్నాయి మార్కెట్ వర్గాలు. మరి మళ్ళీ తగ్గుతాయో పెరుగుతాయో తెలియాలంటే మరికొన్ని వేచి చూడాల్సిందే.

# భూమా ఫ్యామిలీలో పొలిటికల్ వార్

కర్నూలు, ఆగస్టు 8, కర్నూలు జిల్లాలో భూమా ఫ్యామిలీ వారసులు రాజకీయ భవిష్యత్ కోసం సిగపట్లు పడుతున్నారు. భూమా నాగిరెడ్డి, శోభా నాగిరెడ్డి అకాల మరణాలతో కుటుంబంలో పిల్లలు ఒంటరి వారయ్యారు. తల్లి మరణం తర్వాత తండ్రి వేలు పట్టుకుని రాజకీయాలు నేర్చుకున్న భూమా అఖిలప్రియ, నంద్యాల ఉపఎన్నికల సమయంలో రాజకీయాల్లోకి వచ్చిన భూమా నాగిరెడ్డి అన్న కుమారుడు బ్రహ్మానందరెడ్డిలతో పాటు తాజాగా జగత్ విఖ్యాత్ రెడ్డి, భూమా మౌనికా రెడ్డిలు కూడా ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. కానీ ఎవరికి సీటు అనేది మాత్రం స్పష్టత లేకుండా పోయింది.ఇటీవల చంద్రబాబును భూమా మౌనికారెడ్డి తన భర్త మంచు మనోజ్ తో కలిసి చంద్రబాబు వద్దకు వెళ్లారు. తమ ఈ సందర్భంగా వారు రాజకీయాలు మాట్లాడలేదని మీడియాకు చెప్పారు. కానీ భూమా మౌనికారెడ్డి రాజకీయ జీవితంపై ఆసక్తిగా ఉన్నారని అదే విషయాన్ని చంద్రబాబుతో చెప్పారని అంటున్నారు. భూమా నాగిరెడ్డి చనిపోయిన తర్వాత జరిగిన నంద్యాల ఉపన్నికల్లో భూమా మౌనికారెడ్డి ప్రెగ్నెంట్ గా ఉన్నప్పటికీ విస్తృతంగా ప్రచారం చేశారు. ధాటిగా మాట్లాడగల సామర్థ్యం ఉండటంతో అందరి దృష్టిని ఆకర్షించారు. శోభానాగిరెడ్డి లేని లోటును భర్తీ చేస్తారని అనుకున్నారు.

కానీ తర్వాత వ్యక్తిగత కారణాలతో రాజకీయాలకు దూరమయ్యారు. మళ్లీ ఇప్పుడు ఆసక్తి చూపిస్తున్నారు.ప్రస్తుతం నంద్యాల, ఆళ్లగడ్డ స్థానాల్లో భూమా కుటుంబం నంచి ఇద్దరు ఇంచార్జులుగా ఉండగా. టిక్కెట్ల కోసం నలుగురు పోటీ పడుతున్నారు. ఆళ్లగడ్డకు భూమా అఖిలప్రియ ఇంచార్జ్ గా ఉన్నారు. నంద్యాలకు భూమా బ్రహ్మానందరెడ్డి ఇంచార్జ్ గా ఉన్నారు. ఆళ్లగడ్డలో పోటీకి మౌనికారెడ్డి ఆసక్తి చూపిస్తున్నారని.. నంద్యాలలో పోటీకి.. భూమా వారసుడు జగత్ విఖ్యాత్ రెడ్డి రెడీగా ఉన్నారు. ఆయన నంద్యాలలోపర్యటిస్తున్నారు. తన సోదరుడు బ్రహ్మానందరెడ్డి గురించి పట్టించుకోకుండానే తిరుగుతున్నారు. తనకు పోటీ చేసే ఆసక్తి ఉందని.. స్పష్టం చేస్తున్నారు. దీంతో భూమా ఫ్యామిలీలో టికెట్లో కంస రచ్చ జరుగుతుందేమో అన్న ఆందోళన టీడీపీ క్యాడర్లో కనిపిస్తోంది.భూమా వారసుల మధ్య ఆస్తుల వివాదాలు కూడా ఉన్నాయన్న ప్రచారం జరుగుతోంది. కానీ ఆ వార్తలను వారు ఖండిస్తున్నారు. అయితే రాజకయంగా మాత్రం కలిసి నడవకపోవడం ఎవరి రాజకీయ భవిష్యత్ ను వారు చూసుకోవాలనే ప్రయత్నాల్లో ఉండటం మాత్రం.. భూమా అభిమానులకుఇబ్బంది కలిగించేదే. టీడీపీ అధినేత చంద్రబాబు భూమా కుటుంబ సభ్యులనూ పరిష్కరించాల్సి ఉంది. లేకపోతే.. అవి ఆధిపత్య పోరాటానికి దారి తీసే అవకాశం ఉంది.

## గ్రామసర్పంచ్‌లు మహానిరసన కార్యక్రమంలో పాల్గొనాలి



కర్నూల్ ప్రతినిధి ఆగస్టు 8 విభారే న్యూస్కర్నూలు జిల్లా కోడుమూరు అసెంబ్లీ కర్నూల్ రూరల్ మండలం లోనీ గ్రామసర్పంచ్ లను కలసి మహానిరసనలో పాల్గొనాలని ఆహ్వానించారు గ్రామసర్పంచ్ విద్యాసాగర్ ను కలిసి పంచాయితీల నుండి రాష్ట్ర ప్రభుత్వం దోచుకున్న నిధులను తిరిగి రాబట్టేందుకు ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీమతి పురందేశ్వరి ఆధ్వర్యంలో ఈనెల 10వతేదీన రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల ముందు నిరసన తెలపడం జరుగుతుంది అందులో భాగంగా బిజెపి కర్నూలు రూరల్ మండల అధ్యక్షుడు బెస్తఈరన్న ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కలసి 10వ తేదిన జరుగుతున్న కర్నూలుకలెక్టరేట్ముట్టడికార్యక్రమంలోపాల్గొనమనీ కోరడమైనది కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి వేల్పులగోపాల్ రాయలసీమ జోనల్ ఓబిసి మోర్చ ఇంచార్జి మురళీనాయుడు మహిళా మోర్చ రాష్ట్ర కార్యదర్శి గీతామాదురి కర్నూలు పట్టణ విబాగ్ అధ్యక్షుడు మధు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నాయకుడు కార్యకర్త సైనికుడిగా పని చేయాలి

**భూమా బ్రహ్మానందం రెడ్డి మాజీ ఎమ్మెల్యే**



నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 08 విభారె న్యూస్ :- . గోస్పాడు మండలంలోని ఎమ్ . కృష్ణాపురం గ్రామంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ స్థాయి సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి భూమా బ్రహ్మానందరెడ్డి హాజరయ్యారు. సమావేశానికి తెలుగుదేశం పార్టీ నంద్యాల నియోజకవర్గం రవి మండల కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్ ఇన్చార్జీలు,నంద్యాల, గోస్పాడు మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికలకు ఇప్పటినుంచే సమాయత్తం కావాలని తెలిపారు. టిడిపి గెలుపు కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త ఒక సైనికుడి లాగా పని చేయాలని తెలిపారు. గ్రామ ఇన్చార్జి ఉప్పలపాటి బాలీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

## ఆళ్లగడ్డలో క్విట్ ఇండియా ఉద్యమ వేడుకలు ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 08విభారె న్యూస్ :- ఆళ్లగడ్డ పట్టణంలో క్విట్ ఇండియా ఉద్యమ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. స్వాతంత్ర పోరాటంలో క్విట్ ఇండియా ఉద్యమం చాలా కీలక ఘట్టం. నేటికీ క్విట్ ఇండియా ఉద్యమానికి 81 సంవత్సరాలు పూర్తయి 82వ క్విట్ ఇండియా ఉద్యమ వేడుకలను పురస్కరించుకొని అపుస్మ నంద్యాల డివిజన్ అధ్యక్షులు టి అమిర్ భాష ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ పట్టణంలోని కెవి సుబ్బారెడ్డి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యా బృందం తో కలిసి కరస్పాండెంట్ ఓబన్న ఆధ్వర్యంలో పాఠశాల నుండి వైపిపిఎం జూనియర్ కళాశాల వద్దనున్న గాంధీజీ విగ్రహానికి పూలమలేసి క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న సమరయోధులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ ఆచారి పాల్గొన్నారు.

## ప్రజా యుద్ధనౌక గద్దరన్నకు విప్లవ జోహార్లు

**బి డి ఎస్ ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ పగడాల రమేష్**





ఆదోని, ఆగస్టు 8 విభారె న్యూస్ : ప్రజా యుద్ధనౌక గద్దర్ అన్న మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సీపీ యూ ఎస్ ఐ పార్టీ అనుబంధ సంఘం బహుజన డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ అధ్వర్యంలో స్థానిక ఆదోని పట్టణంలో నారాయణ జూనియర్ కళాశాల నందు గద్దర్ చిత్ర పటానికి పూలమాల వేసి, నివాళులర్పించడం జరిగింది. సీపీ యూ ఎస్ ఐ జాతీయ కన్వీనర్ పగడాల కోదండ ఆదేశాలు మేరకు బి డి ఎస్ ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ పగడాల రమేష్ మాట్లాడుతూ గద్దర్ అన్న తన ఆట, పాట,మాటతో తెలంగాణ ప్రజల్లో ఉత్తేజాన్ని నింపుతూ దొరల పెత్తనాలకు, దోపిడీ,దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిస్తూ ఉద్యమాలలో ముందున్నారని అన్నారు. ఏకే 47 కంటే గద్దర్ ఆట,పాట ప్రమాదమని ప్రభుత్వాలు నిర్ణయించుకొని, చంద్రబాబు ప్రభుత్వంలో 1997లో కాల్పులు జరిపితే ఒక బుల్లెట్ తన శరీరంలోనే ఉంచుకొని మరింత ఉత్సాహంతోటి ప్రజా ఉద్యమాల్లో ముందుండి ప్రజలను చైతన్యపరిచి తిరుగుబాటు నేర్పిన ప్రజాయుద్ధ నౌక గద్దర్ అని అన్నారు.తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని తనదైన శైలిలో పాటలు రాస్తూ,పాడుతూ, ఆడుతూ,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో క్రియాశీల పాత్ర పోషించాడని ఆయన అన్నారు.ఆయన మరణం నేటి ఉద్యమాలకు తీరని లోటని,అని భావిస్తూ గద్దర్ ప్రజల మనిషి అని అణగారిన జనం కోసం పోరాడే ప్రజా గొంతుకని అన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ గద్దర్ అన్నకు నివాళులర్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి డి ఎస్ ఎఫ్ పట్టణ నాయకులు వెంకీ, రాజు, సంజయ్, సూరి ,సాగర్, సాయి ,లక్ష్మి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 20 తేది లోపు ఇంటింటి సర్వే పూర్తి చేయాలి

**జనార్ధన్ శెట్టి మహానంది తహసీల్దార్.**



నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 08 విభారె న్యూస్. మహానంది .ఈనెల 20 తేదీ నాటికి ఇంటింటి సర్వే బిఎల్వోలు పూర్తి చేయాలని మండల తహసిల్దార్ జనార్ధన్ శెట్టి బి ఎల్ వో లకు ఆదేశాలు జారీ చేశారు. మహానందిలోని తాసిల్దార్ కార్యాలయంలో బి ఎల్ వో మరియు పంచాయతీ కార్యదర్శులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. గ్రామాల్లో బి ఎల్ ఓ ల పాత్ర కీలకమని అన్నారు. ప్రతి ఇంటికి తిరిగి అర్హులైన ఓటర్లను గుర్తించి ఓటరుగా నమోదు చేయాలని మార్పులు చేర్పులు ఉంటే వెంటనే సరిదిద్దాలని సూచించారు. అనర్హుల ఓట్లు ఉంటే వాటిని కూడా తొలగించాలన్నారు. ఏ ఒక్క అర్హుడైన ఓటరు పేరు నమోదు కాకున్నా పార్టీలకు అతీతంగా నమోదు చేయాలన్నారు. చనిపోయిన వారివి డబుల్ ఓటర్లు గుర్తించి తొలగించాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకుని రావాలని బిఎల్ఓ లను మరియు పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. మహానంది మండలంలో 12,798 గృహాలు ఉన్నట్లు తెలిపారు. 29వేల 512 మంది ఓటర్లు ఉన్నారని ఇందులో 14,513 మంది పురుషులని 14,929 మంది మహిళలు మరియు పదిమంది ట్రాన్స్ జెండర్స్ ఓటర్లుగా 39 పోలింగ్ స్టేషన్లు ఉన్నట్లు తాసిల్దార్ జనార్దన్ శెట్టి పేర్కొన్నారు. గ్రామాల్లోని ప్రజలు సహకరించాలని తాసిల్దార్ కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులు ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి వీఆర్వోలు మరియు పంచాయతీ కార్యదర్శులు ఆయా గ్రామాల బిఎల్వోలుఇ పాల్గొన్నారు.

## సాగునీటి కోసం గళమెత్తిన రైతులు



నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 08 విభారె న్యూస్ :-కె.సి.కెనాల్, ఎస్ ఆర్ బీసి , తెలుగుగంగ, హంద్రీ-నీవా అసయకట్టుకు తక్షణమే నీటిని విడుదల చేయాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు వై.యస్.రెడ్డి, ఏరువ రామచంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాయలసీమ సాగునీటి సాధన సమితి పిలుపుమేరకు తరకివచ్చిన తెలుగుగంగ, కె.సి.కెనాల్ ఆయకట్టు రైతులతో కలిసి కె.సి.కెనాల్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ తిరుమలేశ్వరరెడ్డి, నంద్యాల జిల్లా రెవిన్యూ పరిపాలన అధికారి పుల్లయ్య లకు ఈ మేరకు వినతిపత్రం అందజేసినారు.శ్రీశైలం రిజర్వాయర్ నీటి లభ్యతపై అనుమానాలున్న ప్రస్తుత సందర్భంలో విద్యుత్ ఉత్పత్తి కంటే త్రాగునీటికి, తరువాత సాగునీటికి ప్రాధాన్యత ను ఇవ్వాలని, ఈ నేపథ్యంలోనే శ్రీశైలం రిజర్వాయర్ లో 875 అడుగుల పైన ఉన్నప్పుడే విద్యుత్ ఉత్పత్తిని చేపట్టాలని అధికారులకు సమితి నాయకులు విజ్ఞప్తి చేశారు.ఎస్ ఆర్ బీ సీ కె.సి.కెనాల్, తెలుగుగంగ, హంద్రీ-నీవా, గాలేరు-నగరి ప్రాజెక్టుల రిజర్వాయర్లకు తక్షణమే నీటిని విడుదల చేసి ఆయా ఆయకట్లకు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాలలో కె.సి.కెనాల్ , తెలుగుగంగ, ఎస్ ఆర్ బీసి ఆయకట్టు ప్రాంతాల గ్రామ నాయకులు, రైతులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## వి ఆర్ ఏ లను రెగ్యులర్ చేయాలి,:సీఐటీయూ

నంద్యాలనంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 08 విభారె న్యూస్ :-వీఆర్ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారికి వీఆర్వోలుగా ప్రమోషన్లు ఇవ్వాలని ఎపి గ్రామరెవెన్యూ సహాయాకుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో బాగంగా నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు చేపట్టిన నిరాహార దీక్షలు మంగళవారం నాటికి రెండవ రోజుకు చేరుకున్నాయి.నిరాహార దీక్షలను ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం, నిర్మలమ్మ ప్రారంభించారు. ఈ నిరాహార దీక్షలకు వి ఆర్ ఏ ల సంఘం జిల్లా అధ్యక్షులు నాగేష్, భూపాల్ అధ్యక్షతనజరిగిన నిరాహార దీక్షలకు ముఖ్య అతిథులుగా సీఐటీయూ జల్లా ప్రధాన కార్యదర్శి ఏ . నాగరాజు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీ, బాల వెంకట్ ఏపీ అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శ ఎం. నిర్మలమ్మ లు పాల్గొని మాట్లాడుతూ వీఆర్ఏల కు పే స్కేల్ అమలు చేయాలని నామినేలుగా పనిచేస్తున్న వారందని వి ఆర్ ఒ లుగా నియమించాలని అర్హత కలిగిన వీఆర్ఏలకు ప్రమోషన్లు ఇవ్వాలని అధికారుల రాజకీయ వేధింపులు ఆపాలని అక్రమ తొలగింపులు చేయరాదని డిమాండ్ చేస్తూ వీఆర్ఏలు చేస్తున్న పోరాటానికి సిఐటియు సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ భవిష్యత్ జరగబోయే ప్రత్యక్ష ఆందోళనకు సిఐటియు ముందుండి పోరాటం నిర్వహిస్తామని అన్నారు. ఈ రెండవ రోజు నిరాహార దీక్షలకు ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా నాయకులు శ్రీనివాసులు, మహేష్, సలాం, అబ్దుల్, గఫూర్, భాష,మలీ, రమణల నాయకత్వంలో జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల నుండి మంది వీఆర్ఏలు పాల్గొన్నారు. ఈ నిరాహార దీక్షలకు ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రాజశేఖర్, సహాయ కార్యదర్శి టి రామచంద్రుడు పాల్గొని మాట్లాడుతూ వీఆర్ఏలు చేస్తున్న న్యాయమైన డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



## కంబళదిన్నె సియస్ఐ యూత్ కమిటీ ఎన్నిక



పెద్దకడబూరు ఆగష్టు 08:౧ ( విభారె న్యూస్) పెద్దకడబూరు మండలంలోని కంబళదిన్నె యస్సీ కాలనీలో సియస్ఐ చర్చ్ సంఘ కాపరి రె:వ: ముత్తు మనోహర్ గారి అధ్వర్యంలో సంఘంలో ఉన్న యౌవనస్తులను ఒక తాటి మీద భక్తి భావజాలంతో సన్మార్గంలో నడిపించాలని ఆలోచనతో ఒక కమిటీ ఎర్పాటు చేసారు ఇందులో యూత్ డైరెక్టర్ సహోదరుడు ఆశ్రవదము గారిని ఎన్నిక చేశారు యూత్ సెక్రటరీగా విజయ్ కుమార్ యూత్ ట్రెజరారిగా ఎసేపుఎన్నిక అయ్యారు కోఅర్డినెటర్స్ గా నలుగురు ఎన్నికయ్యారు రాజేష్ రాజు అనిల్ రాజు యూత్ కమిటీ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రెవ.ముత్తు మనోహర్ గారు మాట్లాడుతూ ఈ కమిటీకి సలహాదారులు అవసరమని ముగ్గురును ఎన్నిక చేశారు రెవ: శాంతి రాజు జక్రయ్య ప్రభాకర్ ఎన్నిక అయిన వీర అందరిని ఆదివారం సంఘ సమక్షంలో ఆహ్వానిస్తూ బహిరంగంగా ప్రకటన చెస్తాను అని అలాగే అవసరమును బట్టి కొంత కాలం నిర్ణిత పరిణామం ఉంటుంది అని ఇందంత మన సంఘ క్షేమమే సంఘ అభివృద్ధి నా ధ్యేయం అని చెప్పారు

## భూమా అఖిలప్రియ దంపతుల సమక్షంలో టిడిపిలో చేరిక టిడిపిలో చేరిన ఇసుకపల్లి గ్రామస్థులు



ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 08 విభారె న్యూస్ :- మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, భార్గవ్ రామ్ దంపతుల సమక్షంలో పలువురు టిడిపిలో చేరారు. మంగళవారం సిరివెళ్ల మండలం ఇసుక పల్లి గ్రామానికి చెందిన 24 కుటుంబాలు సిరివెళ్ల మండల టిడిపి కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో వైకాపాను వీడి టిడిపిలో చేరారు. భూమా అఖిలప్రియ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి భూమా అఖిలప్రియ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం చేసే అక్రమాలు అవినీతిని నచ్చక ప్రజల్లో తిరుగుబాటు తనం వచ్చిందన్నారు. వైకాపాలో మాకు న్యాయం జరగడంలేదని, వైకాపా వారే టిడిపిలో చేస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ భూమా కుటుంబ నాయకత్వం నచ్చి ఈ రోజున ఇసుకపల్లి కు చెందిన 24 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి రావడం జరిగిందని, వారికి సముచిత గౌరవాన్ని ఇస్తామని తెలుగుదేశం పార్టీలోకి స్వాగతం పలుకుతున్నామన్నారు.

## రవాణా శాఖలో నూతనంగా రాయలసీమ జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ గా ఎం బసిరెడ్డి

నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 08 విభారె న్యూస్:- జిల్లాల పర్యటనలో భాగంగా మంగళవారం కర్నూలు మరియు నంద్యాల రవాణా శాఖ కార్యాలయాలను సందర్శించిన కమిషనర్ ఎం. బసిరెడ్డి . నంద్యాల యందు వాహన డీలర్లతో మరియు రవాణా శాఖ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. డీలర్లకు సంబంధించి వాహనాల యొక్క అమ్మకాలు , లైఫ్ టాక్స్, ఫీజులు ఇతర వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. వాహన్ వెబ్సైట్లో వాహనాల రిజిస్ట్రేషన్ తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. నంద్యాల, డోన్, ఆత్మకూరు రవాణా శాఖ కార్యాలయాల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవాణా శాఖ సిబ్బంది మరియు వాహన డీలర్లు బసిరెడ్డి గారిని సన్మానించారు. రవాణా శాఖ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు మరింత పారదర్శకంగా సేవలందించాలని ఆయన సిబ్బందికి సూచించారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**